నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

రూరల్ సీనియర్ కెమిస్ట్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండల పరిధిలోని మగ్గిడి ఖానాపూర్ గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఆదివారం రూరల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సీనియార్టీ ప్రకారంగా సీనియర్ కెమిస్ట్ ను సత్కరిస్తూ ఉంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఆలూర్ మండల కేంద్రానికి చెందిన విజయ్ మెడికల్ అధినేత కందాల వెంకటరమణ స్వామి సీనియర్ కెమిస్ట్ ను మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ సన్మానించారు. సన్మాన గ్రహీత కందాల వెంకటరమణ స్వామి మాట్లాడుతూ గ్రామాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వ్యాధుల నివారణకు తగిన తోడ్పాటునందిస్తూ ఎల్లవేళలా ప్రాణ రక్షణ కోసం ధైర్యాన్ని ఇస్తూ ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా సన్మానించినందుకు కెమిస్ట్ లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రూరల్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ కే. నాగరాజు, క్యాషియర్ తొగర్ల చిరంజీవి,సలహాదారులు గుమ్మడి విట్టల్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఉప్పు రణధీర్ తదితరులు పాల్గొన్నారు..

పనుల కోసం పాఠశాలల పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ ఆదివారం సందర్శించి పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల్లో అవసరమైన పనులను గుర్తించేందుకు ఆయన పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన మరుగుదొడ్ల, మూత్రశాలల మరమ్మత్తులు, తరగతి గదులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, నీటి సౌకర్యం, అదనపు గదుల మరమ్మత్తుల విషయమై ఆయన అధికారులతో చర్చించారు. పాఠశాలలో గుర్తించిన సమస్యలను, మరమ్మత్తులు చేయాల్సిన పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆయన వెంట సెర్ప్ మండల ఏపీఎం కుంట గంగాధర్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, వివో లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, గ్రామ సమైక్యల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌గిరి ఎవరిదో..?

- నేడే కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక
- రేసులో గడ్డం ఇందుప్రియ, అనిత
- క్యాంప్‌లో కౌన్సిలర్‌లు

నవతెలంగాణ-కామారెడ్డి


కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. చైర్‌పర్సన్‌గా బరిలో గడ్డం ఇందుప్రియ, అనిత నిలవగా.. కౌన్సిలర్‌లు క్యాంప్‌లోకి తరలించినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఎక్కువగా సీల్డ్ కవర్ ద్వారానే అభ్యర్థిని ప్రకటిస్తుంది. ప్రస్తుతం కామారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకునే వ్యక్తి పేరును కూడా కాంగ్రెస్ పార్టీ సీల్డ్ కవర్లో పంపిస్తుందా ? లేక ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఈ చైర్మన్ ఎన్నికల కొనసాగుతాయా అనేది పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది.

కామారెడ్డి మున్సిపాల్టీలో మొత్తం 49 వార్డులు ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికలు జరిగిన సమయంలో బీఆర్ఎస్ 23 మంది, కాంగ్రెస్ 12 మంది, బీజేపీ 8 మంది, స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు ఎన్నికైయ్యారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో స్వతంత్రు లు ఆరుగురు, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన వారిలో 8 మంది, బీజేపీ నుంచి ఒకరు బీఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీకి బలం 38కి చేరింది. నిట్టు జాహ్నవి చైర్‌పర్సన్‌గా ఎన్నికైయ్యారు.

కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ రివర్స్ అయింది. కాంగ్రెస్‌లోకి వలసలు పెరిగాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏకంగా 23 మంది, బీజేపీ నుంచి ఒకరు కాంగ్రెస్‌లో చేరడంతో మున్సిపల్‌లో ఆ పార్టీ కౌన్సిలర్‌ల సంఖ్య 28కి చేరింది. ప్రస్తుతం బీజేపీలో ఆరుగురు, బీఆర్ఎస్‌లో 15 మంది కౌన్సిలర్‌లు ఉన్నాయి. అయితే ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో తీర్మానం నెగ్గి జాహ్నవి పదవి కోల్పోయారు.

పోటాపోటీ

చైర్‌పర్సన్ రేసులో మొదటి నంచి గడ్డం ఇందుప్రియ, అనిత ఉండగా.. తాజాగా అనుష సైతం బరిలో ఉన్నట్టు సమాచారం. కాగా వీరంతా గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వారు కావడం గమనార్హం. ఇప్పటివరకు కాంగ్రెస్ నుండి కౌన్సిలర్‌గా గెలిచి అందులోనే ఉన్న వారిని కాకుండా కొత్తగా వలస వచ్చిన వారికి చైర్మన్ పీఠం ఏలా ఇస్తారనేది కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. కానీ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ఉంటామని పేర్కొంటున్నారు.

అయితే కౌన్సిలర్లు సైతం బీసీ అభ్యర్థి చైర్మన్‌గా ఉండాలని కోరుతున్నట్లు సమాచారం. అధిష్టానం కౌన్సిలర్ల నిర్ణయం మేరకు బీసీ వ్యక్తిని చైర్మన్ చేస్తుందా లేక వారి ఆనవాయితీ ప్రకారం వారికి నచ్చిన వ్యక్తిని చైర్మన్ చేస్తోందా అని చర్చనీయాంశంగా మారింది.

క్యాంపుకు వెళ్లిన కౌన్సిలర్లు

నేడు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక ఉండడతో గత నాలుగు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితోపాటు పాత కౌన్సిలర్లను తిరిగి హైదరాబాద్ (క్యాంపునకు) తరలించారు. చైర్‌పర్సన్‌గా ఎన్నికై ఈ అరు నెలలు కొనసాగేది కూడా కష్టంగానే ఉందని మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు పట్టణ ప్రజల సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటీవల అవిశ్వాసం పెట్టిన సమయంలో కౌన్సిలర్‌లను ప్రత్యేక శిబిరాలకు గోవాకు తరలించగా.. ఆయా ఖర్చులను ప్రస్తుతం బరిలో ఉన్న వారిలో ఇద్దరు భరించినట్టు సమాచారం.


క్యాంప్‌లో కార్పోరేటర్‌లు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

రాజ్యాంగానికి తూట్లు పొడిచి
మనువాద సిద్ధాంతం అమలుకు యత్నం

- మతం పేరుతో ప్రజల్లో విద్వేషాలను పెంచే పాలకుల విధానాలను తిప్పికొట్టడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి
- లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి : జయంతి వేడుకల్లో సీపీఐ(ఎం) పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

'ప్రజల్లో మత విద్వేషాలను పెంచి బిజెపి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తుంది. ప్రజల్లో ఉన్న తారతమ్యాలను తొలగించి అందరూ కలిసి మెలిసి ఉండాలని అంటరానితనం పేద గొప్ప అనే తేడా ఉండకూడదని బిఆర్ అంబేద్కర్ సమానమైన హక్కులను కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందిస్తే నేటి పాలకులు ప్రజల్లో విద్వేషాలను పెంచి పాశ్చాత్య సంస్కృతిని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మూడోసారి గెలవాలని చూస్తున్నారు. దీన్ని భారత ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసిన వారవుతామని, అప్పుడే అయనకు నివాళి అర్పించినట్టు అని' సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు.

అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ ఐక్యంగా కదలాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు పి సూరి, విగ్నేష్, నగర నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య, మహేష్, కృష్ణ, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

కడ్తా లేకుండానే ధాన్యం కొనుగోలు

- రైతన్నలు దిగులు చెందొద్దు : రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


ధాన్యం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

'తడిచిన ధాన్యం సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందొద్దు. రైతన్నలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఒక సంచి వెంట 5నుండి 10 కిలోల మేర కాడ్త పేరుతో కిందిస్థాయి నుండి మొదలుకొని పై స్థాయి వరకు దోచుకున్నారని అయినా పట్టించుకోలేదని' రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక కిలో కాడ్త ఇతర పేర్లతో కటింగ్ చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఎవరైన అలా చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఆదివారం ఇందల్ వాయి సహకార సొసైటీ పరిధిలోని గన్నారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. వర్షానికి తడిసి పోయిన వరి ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతన్నలు ఎలాంటి ఆందోళన, దిగులు చెందొద్దని, ఎళ్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంట రైస్ మిల్లులకు చేర్చాలని, రైతులకు ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయనవెంట ఇందల్ వాయి సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, సిఈఓ ఉప్పల్ వాయి రతన్, వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు గంగారెడ్డి, బాల్ రెడ్డి, సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, బైరయ్య, మోతిలాల్, సిహెచ్ దాస్,ముత్తన్న,రామ గౌడ్, రైతులు ఉన్నారు.

ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగానికి
అంబేద్కర్ కృషి అజరామరం

- రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలి
- జయంతి వేడుకల్లో కలెక్టర్‌లు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి



నిజామాబాద్‌లో నివాళి అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు.. కామారెడ్డిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

సామాజిక న్యాయం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితాంతం పోరాడారని ఆయన పోరాటం అజరామరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగంగా తయారు చేయడానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, అధికారులుబి, సాయిలు, నాగరాజు, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని పులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు అందరికీ హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. పుర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి శశికళ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, దళిత, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి
మద్దతు ధర పొందాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-రాజంపేట(కామారెడ్డి)

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. రాజంపేట్ మండలం కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం, గన్ని సంచుల సరఫరా, తాగునీరు వంటి మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. దాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ సిబ్బంది పొందపరచాలన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ నకలు, సెల్ ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయాలని కోరారు. మట్టి కుండాలలో తాగునీటిని రైతులకు అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, సివిల్ సప్లై, సహకార సంఘాల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదం ఏదైనా
స్పందించేందుకు ముందుంటాం

అగ్నిమాపక వారోత్సవాల్లో ఫైర్‌సేఫ్టీ అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/బాల్కొండ


నివాళి అర్పిస్తున్న అగ్నిమాపక అధికారులు, సిబ్బంది

అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర ప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తినష్టం వాటిల్లకుండా సత్వరమే స్పందిస్తామని ఫైర్‌సేఫ్టీ అధికారులు తెలిపారు. 1944 ఏప్రిల్ 14న ముంబాయి విక్టోరియా డాక్ యార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో మృతిచెందిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం వారికి నివాళి అర్పించి ప్రతేటా అగ్నిమాపక వారోత్సవాలు(14 నుంచి 20 వరకు) నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని కార్యాలయంలో అగ్ని మాపక కేంద్రంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్ని మాపక అధికారి భానుప్రతాప్, కేంద్రాధికారి పి. నర్సింగ్ రావు, సిబ్బంధి పాల్గొన్నారు.



వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బాల్కొండ : మండల కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయం వద్ద అగ్నిమాపక వారోత్స వాలు ప్రారంభిం చారు. అనంతరం అగ్ని మాపక శాఖ వారోత్సవాల కర పత్రాలను విడుదల చేశారు. అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామ న్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి శేఖర్, టి హరికృష్ణ ,పీసీలు హనుమాన్ చారి, నరేష్ ,డిఓపి సుభాష్, హెూంగార్డు లు పి శ్రీనివాస్, పి వికాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అవసరం ఉందంటే
అప్పనంగా దోపిడీ


తనిఖీలు చేపడుతున్న పోలీసులు

- పలువురి వడ్డీ వ్యాపారుల లీలలు
- వారం రోజులకే పదివేలకు రూ.200 మిత్తి
- ప్రజల అవసరాలను క్యాష్ చేసుకుంటూ డబ్బులిస్తూ చెల్లించకుంటే దాడులు
- పోలీసుల దాడులతో వెలుగులోకి దారుణాలు

నవతెలంగాణ-కామారెడ్డి

డబ్బులు అవసరం ఉందంటే చాలు.. బాధితుల అవసరాలను అవకాశంగా తీసుకొని 3 నుంచి ఐదు రూపాయల చొప్పున వడ్డీ వసూలు చేస్తూ పలువురు వ్యాపారులు దోపిడీకి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమయానికి తిరిగి ఇవ్వడం ఆలస్యమయితే.. ఇంటిమీదకు వచ్చి దాడులకు పాల్పడటం తదితర చట్ట వ్యతిరేక చర్యలకు పలువురు పాల్పడటంతో పలువురు బాధితులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు సైతం కోకొల్లలు. ఈ నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం వీరి ఆగడాలపై దృష్టిసారించింది. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్ల, కార్యాలయాలు, దకాణాల్లో తనిఖీలు చేపట్టి విలువైన దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు.

వడ్డీ వ్యాపారుల ఆగడాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నట్టు పోలీసుల నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్న సమావేశాల్లో చర్చకు వచ్చాయి. ఈ నేపథ్యంలో వీరి ఆగడాలపై దృష్టిసారించాలని నిర్ణయించిన పోలీసు శాఖ వరుల దాడులతో హడలెత్తిసుంది.

జిల్లా కేంద్రంలో ఒకరికి అప్పు ఇచ్చి వారు అప్పు తీర్చకపోవడంతో ఆ ఇంటి యజమాని తీసుకువెళ్లి ఒక రోజంతా వారి ఇంటి వద్ద గుంజకు కట్టేసి ఉంచడంతో ఉదయమా వ్యక్తి పోలీస్ స్టేషన్ సంప్రదించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. జిల్లావ్యాప్తంగా పోలీసుల వద్ద ఉన్న విశ్వాసనీయ సమాచారం మేరకు వడ్డీ వ్యాపారుల ఇండ్లను, కార్యాలయాలను సోదా చేయడంతో భారీ ఎత్తున నగదు, బంగారం బాండ్ పేపర్లు లభ్యం కావడంతో వాటిని సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.


జిల్లా వ్యాప్తంగా గత కొద్దిరోజులుగా సుమారు 70 మంది వడ్డీ వ్యాపారుల ఇండ్లను, కార్యాలయాలను తనిఖీలు చేపట్టారు. ఫిబ్రవరి 22న జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేయడంతో వడ్డీ వ్యాపారుల వద్ద వ్యవసాయ భూముల ప్లాట్ల దస్తావేజులు దొరకడంతో 13 కేసుల నమోదు చేశారు. ఈనెల 12న జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 70 మంది వ్యాపారులపై దాడులు చేసి 23 కేసులు నమోదు చేశారు. ఇందులో నగదు నలభై మూడు లక్షల 58 వేల రూపాయలు, 157 గ్రాముల బంగారం, 315 ప్రామిస్ నెల నోట్లు 63 ప్లాట్ లకు సంబంధించిన కాగితాలు 24 వ్యవసాయ భూములను వడ్డీ వ్యాపారులపై రిజిస్ట్రేషన్ చేసుకున్న పాస్‌బుక్కులు, 25 ఎంపీ చెక్కులు నోటుబుక్కులు, ఖాళీ ప్రామిసరీ నోట్లు ఇతర డాక్యుమెంట్లు దొరకడంతో వాటిని సీజ చేశారు.

బాధితులకు తిరిగి చెల్లిస్తారా..?

వడ్డీ వ్యాపారుల ఇండ్లపై, కార్యాలయాలపై సోదాలు చేపట్టి ప్రామిసరీ నోట్‌లు, బంగారం, వెండి పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో బాధితులకు కొత్త చిక్కు వచ్చి పడినట్టయింది. నగదు కోసం బంగారం, వెండి తనఖా పెట్టగా.. వాటిని తిరిగి తమకు చెల్లిస్తారా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. తీసుకున్న డబ్బులు చెల్లిస్తే తమ వస్తువులు తిరిగి అప్పగించాలని కోరుతున్నారు. ఈ విషయమై పోలీసులను నవతెలంగాణ ఆరా తీయగా.. వ్యాపారుల నుంచి స్వాధీనం చేసుకున్న వాటిని కలెక్టర్ ఆధ్వర్యంలో అప్పగించినట్టు తెలిపారు. తదుపరి కార్యచరణ రూపొందించి బాధితులకు అందజేయనున్నట్టు తెలిపారు. దీనిపై బాధితులు ఆందోళన చెందుతున్నారు. వాటికోసం ఎక్కడెక్కడికి తిరగాలో అని ఆవేదన పడుతున్నారు.

వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికడతాం

పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి



వడ్డీ వ్యాపారాల ఆగడాలను అరికట్టేందుకే దాడులు చేపట్టాం. వడ్డీ వ్యాపారుల పై ఎలాంటి దురుద్దేశంతో దాడులు చేయడం లేదని వారి ఆగడాలను అరికట్టేందుకే దాడులు చేసి అదుపులోనికి తీసుకుంటున్నాం. వడ్డీ వ్యాపారుల వద్ద స్వాధీనం చేసుకున్న డబ్బు, బంగారం కలెక్టర్‌కు స్వాధీనం చేస్తున్నాం. ఆపై కలెక్టర్ చట్ట ప్రకారం ఏ ఏ శిక్షలు ఉంటాయో వాటిని అమలు చేయనున్నారు. వడ్డీ వ్యాపారుల వద్ద కుదువ పెట్టుకున్న బంగారం బాధితులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చి తీసుకున్న డబ్బులు చెల్లించి బంగారం తీసుకెళ్లాలని కబురు ఇవ్వనున్నాం.

యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-మెండోర
మండలంలోని సావెల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల అధికారులు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తహసీల్దార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ , గ్రామ సెక్రటరీ లత , ఎంపిటిసి రాజు కుమార్ , దళిత నాయకులు దోనుపాల.గంగాధర్, యూత్ నాయకుడు ధోనుపాల.సత్యం, యూత్ అధ్యక్షుడు అనిల్, దళిత నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన సత్రం నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళి


భీంగల్‌లో..

నవతెలంగాణ-భీంగల్/ఏర్గట్ల
భీంగల్ పట్టణ కేంద్రంలో బడా భీంగల్ చౌరస్తా వద్ద దళిత ఐక్య సంఘం, మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని బడా భీంగల్ గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఏర్గట్ల : మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, నాయకులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం జీవన్, సభ్యులు పోలింగ్, లక్కం నర్సయ్య, అట్ల పోచయ్య, గన్నారపు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు నివాళి


కంఠేశ్వర్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు


నవీపేట్‌లో...


ఆర్మూర్‌లో...

● ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-విలేకరులు
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ 133వ జయంతి సందర్భంగా పలు పార్టీలు, విద్యార్థిసంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, ఎంఆర్‌పీఎస్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా నివాళ్లు అర్పించారు. నిజామాబాద్ నగరంలోని పూలాంగ్‌వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు.

కంఠేశ్వర్: టీఎస్‌యూటీఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలాంగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు డి.సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సిరాజుద్దీన్, జిల్లా కార్యదర్శులు జి. గంగాధర్, ఎస్. రాజారామ్, జి. ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు ఈ.శ్రీనివాస్, పి. వినోద్, జి. గంగాధర్ (సొన్ పెట్), ఎం. భాజన్న, ఎం. రవీందర్ పాల్గొన్నారు.

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివారం నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి దీపిక, నగర నాయకులు ఆజాద్, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మతోన్మాదం మనువాద బిజెపి, దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 మే 13న జరగనున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. . తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ రద్దు చేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు.

నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో అదనపు డిసిపి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు, అదనపు డిసిపి (ఎఆర్) డి. శంకర్ నాయక్, ఎఎస్‌పి శేషాద్రిని రెడ్డి, ఐపియస్ హాజరై అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది. దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరాని తనం, అసమానతలు రూపుమాపుటకు తోడ్పడిన ఘనత డా? బి.ఆర్. అంబేద్కర్కు దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ప్రస్తుతం దేశంలో చట్టాలు సమర్థవంతముగా అమలు అవుతున్నాయని తెలిపారు. ఆర్మ్‌డ్ రిజర్వు ఎసిపి కె. నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం , ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ వెంకట్ (అడ్మిన్), శ్రీనివాస్ (వెల్ఫేర్), ఐటి కోర్ సిబ్బంది, సిసిఆర్‌బి సిబ్బంది. పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లెంటు సెల్, స్పెషల్ పార్టీ, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ విజి గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బాజిరెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు ప్రజల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో హక్కులను కల్పించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం అది కేసీఆర్ గారికే సాధ్యమైందని అన్నారు. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

మోపాల్ : మండలంలోని మంచిప్ప గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో ముఖ్యఅతిథిగా ముంపు గ్రామాల గౌరవాధ్యక్షులు, జ్ఞానోదయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దేవ శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు గోవుర్ నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవదాస్, బుద్ధ భూమయ్య జై భారత్ యూత్ అధ్యక్షులు నాయుడు సాయిరాం, రాజేష్, మాజీ వీడిసి అధ్యక్షులు నవిన్, అంబేద్కర్ యువజన అధ్యక్షులు సంజీవ్, యువజన సంఘ సభ్యులు, గ్రామ అభివద్ధి కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు.

నిజామాబాద్ సిటీ : టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని పులాంగ్ చౌరస్తా లోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేదా గంగాధర్, ఏసీ సెల్ అర్బన్ అధ్యక్షులు ఐలపాక సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య నిజామాబాద్ నగరంలోని పూలంగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి నంది వినయ్ కుమార్, కోశాధికారి నీలగిరి రాజు, ఉపాధ్యక్షులు భత్తుల కిష్టయ్య, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం పాముల బస్తి ఆధ్వర్యంలో బస్తి అధ్యక్షులు బత్తుల కిష్టయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

పూలాంగ్ చౌరస్తాలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఇందూర్ అన్ ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇందూర్ అన్ ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్యక్షుడు తర్ల కీర్తి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం ఆవిన్, క్యాషర్ కొర్వ సతీష్, జాయింట్ సెక్రెటరీ అనిల్, సలహాదారుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి నిజామా బాద్ ప్రధాన బస్ స్టాండ్ లో రీజినల్ మేనేజర్ కార్యాలయం లో నిర్వహించారు, అలాగే బస్ స్టాండ్‌లో ప్రయాణికులకు రీజినల్ మేనేజర్ కె. జాని రెడ్డి, డిపో మేనేజర్ యన్. సాయన్న పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ టి. పద్మజా, నిజామాబాద్-2 , ఆర్టీసి ఉద్యోగులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర నాయకులు ఏం.శివకుమార్ అన్నారు. సీపీఐ (ఏం -ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ పులంగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నగర నాయకులు జెల్ల మురళి , గొంట్యల రమేష్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, వంశీ, నిఖిల్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం ఆధ్వర్యంలో నగరంలోని పులాంగ్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంజిత్, నాయకులు టోకు, నవీన్, వంశీ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో, తిర్మన్‌పల్లి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, తెలంగాణ యూనివర్సిటీలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి చింతల దాస్, కార్యదర్శి తిరునగరి శ్రీదర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, విడిసి సభ్యులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని అంబేద్కర్‌కు జోహార్లు అర్పించి అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతినబూనారు.

ఆర్మూర్ : తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ గజానన్, ఆర్.ఐ అశోక్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ జలంధర్, జూని యర్ అసిస్టెంట్ సురేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి, పెర్కిట్, సుభాష్ నగర్‌లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ , మాజి మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్ను భాయ్ , పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించారు.


ధర్పల్లి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ

మండలంలోని మంతిని గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు అజీమ్ కార్యకర్తలు సాయిలు, రవి గౌడ్, చింతాల శ్రీనివాస్, గొల్ల గంగారం, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : నేటి భారతీయ సమాజానికి డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గం ఆదర్శనీయమని స్కౌట్స్ మరియు గైడ్స్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కె సాల్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మొదటగా డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం రావుట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దినేష్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం రావుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు, అంబేద్కర్ యువజనసంఘము సభ్యుల పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ మండలం అంక్సాపూర్, ముప్కాల్ మండల కేంద్రం, మెండోర మండలం సోన్ పెట్, పోచంపాడ్, భీంగల్ మండల కేంద్రం, బాడా భీంగల్, మోర్తాడ్ మండలం పాలెం, ఏర్గట్ల మండలం తొర్తి గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అంబేద్కర్ కొందరి వారు కాదు అందరివాడు అని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆర్టికల్ 3 ద్వారానే ఏర్పడిందని ఎప్పుడు కేసీఆర్ అంటారన్నారు. అందుకే కేసీఆర్ హైదరాబాద్ నడి బొడ్డున నిర్మించిన సెక్రెటేరియట్‌కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని, 125 అడుగుల ఎత్తున్న అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జమున, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, రేగుళ్ల రాములు, నీరడి భాగ్య, వివిధ సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ధర్పల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రనికి, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి లతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు ఆధ్వరంలో ఘనంగా నివాళలు అర్పించారు. అన్ని గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు ఘంగా నివాళలు అరిపించారు. కార్యక్రమంలో చెలిమెల శ్రీనివాస్, చెలిమేల నర్సయ్య, మహిపాల్ యాదవ్, పుప్పాల సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి, రాకేష్, జి శంకర్, డి గంగమోహన్, గడ్డం అశోక్, అబ్దుల్ హమీద్, అరుగుల రాజేశ్వర్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరై పూలమాలలు వేసి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంను కొనియాడారు. ఆయన సూచించిన అడుగుజాడల్లో నడవాలన్నారు. కొత్తపల్లి, వేంపల్లి, నల్లూర్, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాల్లో సైతం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

మోర్తాడ్ : మండలంలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద దళిత నాయకులతో పాటు పలువురు నాయకులు పూలమాలవేసి జయంతి నిర్వహించారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

నవీపేట్ : మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ ఆదివారం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ మహబూబ్, వసంత్, మురళి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మతాలు, కులాల మధ్య అసమానతల తొలగింపునకు అంబేద్కర్ స్ఫూర్తితో మరింత కృషి జరగాలని జన వికాస సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులాలు, మతాల పేరుతో అసమానతలు పెరుగుతున్నాయని, ఆ అసమానతలను తొలగించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా అణగారిన వర్గాలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ఈ పరిస్థితులు మారెందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీలు ఏకమై పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ రావు, అబ్బన్న, లోకం నర్సయ్య సూరిబాబు, కరిపే మల్లేష్, జావిద్, జనార్దన్, హరినాథ్ సింగ్, తెడ్డు కిరణ్, పోసాని తదితరులు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


డిచ్‌పల్లిలో...


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో..

ఏవైఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పంచశీల జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం ఒక్క కులానికో, మతానికో, జాతికో, ప్రాంతానికో అంకితం కాదన్నారు. ఆయన ఒక గొప్ప సామాజిక శాస్త్రవేత్త, ప్రపంచంలో మరెవరూ చదవలేనన్ని డిగ్రీలను అందుకున్న ప్రపంచ మేధావి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, స్వేచ్ఛ, సమానత్వ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు అని తెలిపారు. ప్రపంచమే ఆయన జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా అభివర్ణించిందన్నారు. అంతకుముందు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి ఎంపీడీఓ చింత రాజ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, మండల అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ మైలారం సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ పాలేపు చిన్న గంగారాం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు సారా సురేష్, అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు కొంటికంటి నరేందర్, సన్నీ, వినయ్, బాబురావు, గంగాధర్, సుభాష్, నరేష్, ఆంజనేయులు, శ్రీకాంత్, గోపి, సుభాష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


పిప్రిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్
మండలంలోని పిప్రి గ్రామంలో ఎంఆర్పిఎస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు సుంకం భూషణ్,, వినయ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగం ప్రదీప్ మాదిగ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ , కార్యదర్శ అనిల్ మాదిగ రమేష్ మాదిగ, ప్రశాంత మాదిగ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో...
దళిత ఐక్య సంఘటన డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ డి విజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. రమేష్. లక్ష్మి నర్సయ్య. మౌలానా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పాంగ్రా పరిధిలోగల సుందరయ్య కాలనీలో జరిగిన 133వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తుందని, ఇప్పటికే అనేక మార్పులు చేసే ప్రయత్నం చేసిందని తెలిపారు. ఈ దేశంలో మనుధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా, లౌకికవాదాన్ని కాపాడుతూ అంబేద్కర్ ప్రతిపాదించిన విధానాలను తుంగలో తొక్కుతున్నాయని అన్నారు. దేశాన్ని రక్షించుకోవాలంటే ఈ ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టాలని వ్యవసాయ కూలీలందరికీ విజ్ఞప్తి చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్టు బిజెపి నాయకులు అంబేద్కర్ వర్ధంతి, జయంతులని చేస్తున్నట్టు నటిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని, సామాజిక వ్యత్యాసాన్ని పారదోలే లౌకిక తత్వాన్ని కాపాడాలని బిజెపికి హితువు పలికారు. కార్యక్రమంలో నాయకులు హైమద్, భీమాశంకర్, పోషవ్వ, సి. శంకర్, దేవదాస్, నరసవ్వ, వసంత, శ్యామల,రుక్మిణీ బాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నియామకం గందరగోళం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కామారెడ్డి నియోజకవర్గ ఏడు గ్రామాల అధ్యక్షునిగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ సమక్షంలో రెడ్డిపేట గ్రామానికి చెందిన మద్దికుంట నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా అన్నారంకు చెందిన రగోతం రెడ్డి, మద్దికుంట గ్రామానికి చెందిన బండి ప్రవీణ్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించినట్లు ఆదివారం సోషల్ మీడియాలో హల్‌చల్ అయింది. ఏడు గ్రామాలకు చెందిన మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు స్థానిక జెడ్పిటిసి నారెడ్డి మోహన్‌రెడ్డి సమక్షంలో సమావేశమై ఎలాంటి సమాచారం లేకుండా కష్టపడిన వారికి విలువ నివ్వకుండా, పార్టీలు మారిన వ్యక్తులకు పదవులు కట్టబెట్టినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు సరైనవి కావని, కాంగ్రెస్ పార్టీలో వర్గ బేధాలు లేవని, త్వరలో షబ్బీర్ ఆలీ సమక్షంలో పూర్తి సమాచారాన్ని వెల్లడించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అనాథ శవాలకు ఆత్మ బంధువులా అన్ని వారై అంతిమ సంస్కారాలు నిర్వహిస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ. వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఇద్దరు యాచకులు మృతి చెందగా వారికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో నవీపేట్ ఎస్ఐ యాదగిరి రెండు అనాథ శవాలకు అంత్యక్రియలు చేయాలని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరారు. ఆదివారం దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ శ్మశాన వాటికలో అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించినట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి మద్ది గంగాధర్, కార్యదర్శి కాసుల సాయితేజ, జయదేవ్, రాజు, నవీపేట్ పోలీస్ సిబ్బంది, గంగా ప్రసాద్ పాల్గొన్నారు.


కంఠేశ్వర్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి..


జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..


కామారెడ్డి : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు


కంఠేశ్వర్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి..

మేధస్సును ధారబోసిన అంబేద్కర్

రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

ఆ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

- అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి
- పిలుపునిచ్చిన పలువురు వక్తలు
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి

రాజ్యాంగం రద్దుకు కుట్ర జరుగుతోందని.. ఆ కుట్ర పన్నుతున్న బీజేపీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం కన్నీటి సంద్రమయమని.. ప్రతి రోజూ పోరాటమేనన్నారు. చుట్టూ అవమానాలు, అవహేళనలు చేసే సమాజం ఉన్నా.. అంబేద్కర్ వీటన్నింటినీ తట్టుకున్నారని గుర్తుచేశారు. అంటరానివాడిగా ముద్ర ఉన్నప్పటికీ అలాంటి చోట ఎన్నో అవమానాలను మౌనంగా భరిస్తూ ఉలి చెక్కిన శిల్పంలా తనను తాను మలచుకుంటూ రాజ్యాంగ నిర్మాతగా మారారని కొనియాడారు. -నవతెలంగాణ, విలేకరుల బృందం


బోధన్ : సాలూరా మండల కేంద్రంలో..


లింగంపేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే


దోమకొండ మండల కేంద్రంలో..


పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో..


సదాశివనగర్‌లో..


కామారెడ్డి : బీఎస్పీ ఆధ్వర్యంలో..


వర్నిలో..


కామారెడ్డి : జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది


రెంజల్ మండల కేంద్రంలో..


నాగిరెడ్డిపేట్ : పోచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి


భిక్కనూర్‌లో..


పొతంగల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల


గాంధారి మండల కేంద్రంలో..


నిజాంసాగర్ : టీవీయూవీ ఆధ్వర్యంలో..


కోటగిరి మండల కేంద్రంలో నివాళి..


పిట్లం : అన్నారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి జుక్కల్ ఎమ్మెల్యే నివాళి


రామారెడ్డిలో..

సమసమాజ స్వాప్నికుడు అంబేద్కర్

- సామాజిక సేవకుని ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన సామాజిక సేవకులు అబ్దుల్ హుస్సేన్ ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకొని మైకు పెట్టి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రచారం చేశారు. పట్టణం నుండి మామిడిపల్లి, పెర్కిట్‌ల మీదుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థికవేత్త ,,సమ సమాజ స్వాప్నికుడు బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశ పురోభివృద్ధికి, సమాజ సేవకై పాటుపడాలని కోరారు.


అంబేద్కర్ గురించి ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్న అబ్దుల్ హుస్సేన్

నూతన గ్రామ అభివృద్ధి కమిటీకి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నూతన సర్వసమాజ్ (గ్రామ అభివృద్ధి కమిటీ) సదర్ సభ్యులుగా ఆకుల లక్ష్మణ్, భూమేని రవి, సంబరి శ్రీనివాస్, సాజిద్, సిరిపురం రాజన్న ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఆదివారం గ్రామస్థులు, అన్ని కులసంఘాల సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా. నూతనంగా ఎన్నికైన సభ్యులు గ్రామ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఎన్నికైన నూతన కమిటీలను కౌన్సిలర్లు ఆకుల రాము, మేడిదాల రవిగౌడ్, కోనపత్రి కాశీరాం అభినందించి గ్రామా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.


వీడీసీ సభ్యులను సన్మానించిన పలువురు

రాయల్ తైక్వాండో ఆధ్వర్యంలో
బెల్టు టెస్టు ప్రమోషన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో గల రాయల్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ సాంబాడి ప్రవీణ్ కుమార్ వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ స్థానిక క్షత్రియ సమాజ్ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌హెచ్‌ఓ రవికుమార్ మున్సిపల్ చైర్మన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సేఫ్టీ ముఖ్యమని చదువుతోపాటు మనోధైర్యం ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులతో కఠినంగా కాకుండా ప్రేమతో ఉండాలని ఇంట్లో తల్లిదండ్రుల ప్రవర్తన పిల్లల పైన ప్రభావం చూపకుండా ప్రేమానురాగాలతో మెలగాలని తెలియజేశారు. పిల్లల సక్సెస్ ఫెయిల్యూర్ తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందని వారన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ... ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ముఖ్యమని అన్నారు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ తీసుకొని సమ్మర్ లోనైన విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పాఠాలను నేర్పిస్తే జీవితంలో మనోధైర్యంతో ముందుకు సాగుతారని వారు తెలిపారు. ఎంతో ఓపికతో విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పాఠాలను నేర్పిస్తున్న తైక్వాండో మాస్టర్ సాంబాడి ప్రవీణ్ కుమార్‌ను ఎస్‌హెచ్‌ఓ, కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా బెల్ట్ ప్రమోషన్ టెస్టులో పాస్ అయిన విద్యార్థులకు ఎస్‌హెచ్ ఓ కమిషనర్ చేతుల మీదుగా నూతన బెల్టులను అందించారు. ఈ కార్యక్రమంలో రాయల్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు


ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-ముప్కాల్

శ్రీ కోదండ రామాలయం' 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల18వ తేదీ వరకు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా చేపట్టడం జరుగుతుందని ఆలయ అర్చకులు జోషి నాగరాజు తెలిపారు. ఆదివారం ఉదయం భక్తుల మధ్య స్వామి వారికి పూజ కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం వేయి దీపాలతో రామయ్య దర్శన సేవలను కొనసాగించారు. ఈ నెల 17న స్వామి కళ్యాణం, రథోత్సవం, 18న బమహా అన్నదాన సత్రం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కావున చుట్టూ ప్రక్కల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

10వ డివిజన్‌లో మంచి నీటి బోరు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా దళిత్ కళ్యాణ్ సమితి ఆధ్వర్యంలో పదవ డివిజన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన ట్రస్ట్ ద్వారా కాలనీవాసులకు మంచినీటి కోసం కొద్ది రోజుల క్రింద వేసిన మంచి నీటి బోర్ ప్రారంభించారు. అంబేద్కర్ పుట్టిన రోజున తన ట్రస్ట్ ద్వారా మంచినీటి బోర్ ప్రజలకు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. వేసవిలో మంచినీటి కొరత ఉందని చెప్పగానే స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కి కాలనీ వాసులందరు ప్రతేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో 10వ డివిజన్ బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, శివాజీ, సాయిగౌడ్, రాజు గొనె, నాగరాజు, దళిత కళ్యాణ్ కమిటీ అధ్యక్షులు దయానంద్, భీమ్ రావు, దయానంద్ సోకులే, బాబురావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జన్మనిచ్చిన గ్రామం రుణం తీర్చుకుంటా

- రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి
- సొంత ఊరిలో సన్మానం


మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఇటీవల రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మానాల మోహన్ రెడ్డిని ఆదివారం వారి సొంత గ్రామమైన బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రాంగి మండలం మానాలలో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామం యొక్క రుణం తీర్చుకుంటానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో గ్రామాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కష్టాల్లో నష్టాలో వెంట ఉన్న మానాల గ్రామ ప్రజల కోసం ఎంత దూరమైన వెళతానని భరోసా ఇచ్చారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని, మానాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హయంలో గతంలో జరిగిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కంటే మానాల గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతానని మానాల మోహన్ రెడ్డి మాట ఇచ్చారు. కార్యక్రమంలో రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూము జలపతి, జక్కు మోహన్, జక్కు వంశీ, రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మానస, మాజీ ఉపసర్పంచ్ చంద రాజేశం, మాజీ సర్పంచులు తుక్కయ్య, సుదర్శన్ గౌడ్, నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, మానాల గ్రామ పరిధిలోని తండాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు


కాంగ్రెస్‌లో చేరిన కమ్మర్‌పల్లి మండల నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మోర్తాడ్/భీంగల్

మండల కేంద్రానికి చెందిన మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అజ్మతు హుస్సేన్ (పాషా), ఆయనతో పాటు మరో వందమంది ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా అజ్మత్ హుస్సేన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సునీల్ కుమార్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, అజారుద్దీన్, గంగారెడ్డి, పాలెపు నరసయ్య, బుచ్చి మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మోర్తాడ్: కాంగ్రెస్ చేరిన రజక సంఘం సభ్యులు

మోర్తాడ్: మండల కేంద్రంలోని రజక సంఘ సభ్యులు ఆదివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరిక అయ్యారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన రెండు పంతల రజక సంఘ సభ్యులు చేరిక అవుతున్నట్లు తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి అశోక్ రాము తదితరులు పాల్గొన్నారు.

భీంగల్: మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 50 మంది ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ముచ్కూర్ సొసైటీ డైరెక్టర్ అరిగేల జనార్ధన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు వెన్నెల సందీప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గి దామోదర్ గౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సునీల్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో పిప్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పఠాని జేమ్స్, రాజేష్ పల్లె శేఖర్,కోరాడి లింబాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భీంగల్ : పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న ముత్యాల్ సునీల్‌కుమార్

అమ్మ నీదు మనసు గొప్పది ఆడియో ఆవిష్కరణ

- అమ్మను, ఆదిశక్తిని ఒకే పాటలో రచించడం గొప్ప విషయం
- మధురమైన అనుభూతి ఇచ్చే పాట
- మృగ బీడీ కంపెనీ మేనేజర్ రాజేష్ కామత్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అమ్మను, ఆదిశక్తిని ఇద్దరిని ఒకే పాటలో రచించడం గొప్ప విషయమని, ఈ పాట మధురమైన గొప్ప అనుభూతి ఇచ్చే పాటగా రచించి ఆవిష్కరించడం గొప్ప విషయమని మృగ బీడీ కంపెనీ మేనేజర్ రాజేష్ కామత్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఓం కార నాగ శక్తి మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మ నీదు మనసు గొప్పది ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మృగ బీడీ కంపెనీ మేనేజర్ రాజేష్ కామత్, జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన దికొండ రవి కుమార్ ఆడియోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒకే పాటలో జన్మనిచ్చిన తల్లిని, జ్ఞానాన్ని ఇచ్చిన గురువును, దారి చూపిన దేవతను వారి గొప్పతనాన్ని రచించి మధురమైన పాటను అందించడం అభినందనీయం అన్నారు. పాటలో రచయిత సమాజానికి మంచి సందేశాత్మక విషయాన్ని సులువుగా అర్థమయ్యే రీతిలో రాశారన్నారు. సినిమా పాటను తలపించేలా సంగీతం, గానం ఉందని అన్నారు.అనంతరం గీత రచయిత ఛాట్ల నారాయణ మాట్లాడుతూ సంవత్సరం క్రితమే ఈ పాటను రాశానని, పాట రాసిన సందర్భంలో కన్నీళ్లు ఆగలేవని, ఈ పాటలో అమ్మను, గురువును, కనకదుర్గమ్మను స్మరిస్తూ రచించానన్నారు. ఈ పాటను మీరందరూ ఆదరించి ఓంకార నాగశక్తి మాత ట్రస్ట్ యూ ట్యూబ్ చానల్లో వీక్షించాలని కోరారు. పాటకు గాయకులుగా కర్క రమేష్ పటేల్ (వాడి), సంగీతం మాడ బోయి ఆంజనేయులు, కంపో జింగ్ దినేష్ కుమార్ బోడ, లిరిక్స్ ఎడిటర్‌గా మిత్రుడు లక్ష్మణ్ సహకారం అందించారని అన్నారు. ఈ పాటను మాడ బోయి రికార్డింగ్ స్టూడియో నిజామాబాద్‌లో రికార్డు చేశామని తెలిపారు. పాటకు సంగీతం సమకూర్చిన మాడబోయి ఆంజనేయులు, గాయకులు కర్క రమేష్ పటేల్, కంపోజర్ దినేష్ కుమార్ బోడ లను సన్మానించారు. కార్యక్రమంలో వీడియోగ్రాఫర్ ప్రసాద్, లక్ష్మి నర్సయ్య, కస్తూరి వెంకట రమణ, దాటి కొండ శ్రీ పతి, కట్కం లక్ష్మణ్, గుండేటి రమేష్, నక్క బాబు రావు, కోటే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.


ఆడియో ఆవిష్కరిస్తున్న పలువురు

శ్వాసమీద ధ్యాసనే ధ్యానం

నవతెలంగాణ-మెండోర

మండలంలోని సోన్ పేట్ గ్రామంలో ఆనంద ఆదివారం హ్యాపీ సండే ధ్యానాత్మ జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, జ్ఞానదాతగా తట్టవర్తి వీర రాఘవరావు భీమవరం నుండి హాజరయ్యి మానవులందరూ ధ్యానం చేసి ఆత్మజ్ఞానం పొందితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేయడం వల్ల ఆత్మజ్ఞాన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న 300 మంది ధ్యానులకు సోన్ పేట పిఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో ధ్యానమృతం అందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు బొడ్డు దయానంద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రేమ్ సాగర్, భీమన్న, ఆర్మూర్ ప్రవీణ్ కుమార్, బోదేపల్లి రాజు, చౌటి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, ధ్యానులు పాల్గొన్నారు.

సంతలో మూత్రశాలల ఏర్పాటుకు తీర్మానం

- తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు


మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి చోటా నీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారాంతపు సంతలో మూత్రశాలల ఏర్పాటు కు గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గౌడ్, మేజర్ గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను చర్చించారు. గ్రామంలోని నీటి ట్యాంకులను శుభ్రపరుస్తు క్లోరినేషన్ చేపట్టాలని, గ్రామంలో చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని, వీధి దీపాలు లేని చోట అమర్చాలని పలువురు సూచించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరాంలో గ్రామ పంచాయతీ ఆర్థిక లావాదేవీలను ఖర్చులను సభా లో చదివి వినిపించారు. అంతకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ కుల చారి సతీష్ రావు, అంజయ్య, జూనియర్ అసిస్టెంట్ రజత్, సిబ్బంది సంతోష్, రాము, నర్సయ్య, బాబా, గ్రామ అభివృద్ది కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయవంతంగా గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం ఐఎసిఈ వారి సౌజన్యంతో నిర్వహించిన గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. ఈ గ్రాండ్ టెస్ట్ కు దాదాపుగా 100 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొదటి షిఫ్ట్‌లో గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్ పూర్తిగా కాగా, రెండవ షిఫ్ట్ లో మధ్యాహ్నం 2:30గంటల నుండి 5గంటల వరకు ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారని వర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీను నాయక్ తెలిపారు. పరీక్ష విజయవంతానికి సహకరించిన లక్ష్మణ్, సాగర్ నాయక్ లను అయన అభినందించారు.

అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-1999 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాండురంగ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దాదాపు 25 వసంతాల తర్వాత అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ మనోగతం, ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కోల్పోయిన మిత్రులను స్మరించు కుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పెల్స్ పాఠశాల చిన్నారుల కృషి అభినందనీయం

- సినీ ఆర్టిస్టులు
  ప్రీతినిగం శిల్పారెడ్డి, చరిష్మా

నవతెలంగాణ-ఆర్మూర్

స్పెల్స్ ద పాఠశాల చిన్నారుల కృషి అభినందనీయమని సినీ ఆర్టిస్టులు ప్రీతినిగం శిల్పారెడ్డి, చరిష్మా అన్నారు. గ్రాండ్ సెలబ్రేషన్స్ ఆఫ్ గ్రాడ్యుయేషన్ డే శనివారం రాత్రి పట్టణంలోని పెర్కిట్ శ్రావణ్ కన్వెన్షన్ లో నిర్వహించారు. ధ్యాన తన యాంకరింగ్‌తో అందరిని ఆకట్టుకుంది. చిన్నారులు చేసిన పర్ఫామెన్స్ మీద కాంప్లిమెంట్స్ కామెంట్ చేస్తూ జడ్జిమెంట్ ఇచ్చారు. పిల్లలందరూ తెలుగు హిందీ ఇంగ్లీష్ సాంగ్స్ మీద డాన్స్ పెర్ఫార్మెన్స్ చేశారు. శ్రవణ్ కన్వెన్షన్ ఒక పండుగ వాతావరణంగా మారిపోయింది. గ్రాండ్ పేరెంట్‌కు సన్మానం చేశారు. మదర్స్ నర్సరీ ఎల్కేజీ వారు వారి పిల్లలతో డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ చేసి ఆకట్టుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన కాస్ట్యూమ్ డిజైనర్స్ అండ్ మేకప్ మెన్లు పిల్లలను చాలా చక్కగా మేకప్ చేయించి కాస్ట్యూమ్స్ వేయించి రెడీ చేయించారు అలాగే డాన్స్ మాస్టర్ రాజు వారి టీమ్ చాలా చక్కగా డాన్స్ ప్రాక్టీస్ చేయించి పెర్ఫార్మెన్స్ చేయించారు. దీనికి సహకరించిన స్టాఫ్ సింధూజ, స్వప్న, మిమ్ముల ప్రసన్న ఆధ్వర్యంలో డాన్స్ పెర్ఫార్మెన్స్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కరస్పాండెంట్ షబానా గౌహర్ మాట్లాడుతూ.. ఈ అకాడమిక్ ఇయర్ చేసిన ఆక్టివిటీస్ అకాడమిక్ సైడ్ ఇంప్రూవ్మెంట్స్ గురించి వివరించారు. ఈ ప్రోగ్రాంకు విచ్చేసిన గెస్ట్ ప్రీతినిగం శిల్పారెడ్డి చరిష్మా పిల్లలు తల్లిదండ్రులు, వారి గ్రాండ్ పేరెంట్స్ విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో స్టాఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ షబానా గౌహర్, డైరెక్టర్ రఫీ గౌహర్, స్టాఫ్ సింధూర, సవిత, స్వప్న, రవళి, శ్రావణి, రోజా, విమల, సరిత, ప్రసన్న, సింధుజ, సంతోషిని పాల్గొన్నారు.


చిన్నారులతో స్కూల్ యాజమాన్యం, సినీ ఆర్టిస్టులు

ప్రవహించే ఉత్తేజం జార్జిరెడ్డి

- ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి/ఆర్మూర్

ప్రవహించే ఉత్తేజం కామ్రేడ్ జార్జ్‌రెడ్డి అని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిడిఎస్‌యూ వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జ్ రెడ్డి విద్యార్థుల సమస్యలపై, దోపిడీకి వ్యతిరేకంగా ఓయూ కేంద్రంగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి పునాదులు వేశాడని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం, శాస్త్రీయ విద్యా విధానం రావాలని కోరుకున్నాడని తెలిపారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తామని అన్నారు. మతోన్మాద నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర నాయకులు వంశీ, అనీల్, మల్లు, మారుతి, నితిన్, నందేవ్, అనీల్, శరత్ తదితరులు పాల్గొన్నారు .

డిచ్‌పల్లి: జార్జ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి జయంతి, ప్రిన్స్ మాట్లాడుతూ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గొప్ప విద్యావంతుడని అందుకే జార్జ్ రెడ్డి జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. జార్జి రెడ్డి ఉద్యమస్ఫూర్తితో మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, యూనివర్సిటీలో సమస్యలపైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టీయూ పిడిఎస్‌యూ నాయకులు అక్షయ్, గోపి, ప్రదీప్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పిడిఎస్యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షుడు ఎల్, అనిల్ కుమార్ మాట్లాడుతూ సమసమాజం కోసం శాస్త్రీయ విద్యా విధానం కోసం, ర్యాగింగ్‌కు వ్యిరేకంగా, విద్యా వ్యవస్థలో ఉన్న అవస్థలను ప్రశ్నిస్తూ, మతోన్మాద గుండా ల చేతిలో హత్య కబడ్డ కామ్రేడ్ జార్జి రెడ్డి ని అన్నారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నిఖిల్, నాయకులు మమత, సిద్దు, చరణ్, రాజా, తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో ఆదివారం కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా బోరింగ్ బాలయ్య, ఉపాధ్యక్షుడిగా సాకలి పెద్ద ఆశయ్య, కోశాధికారిగా గట్ల లింబాద్రి, కార్యదర్శిగా వడ్ల నవీన్, సంఘం ఇన్‌చార్జీ తెనుగు సంజీవ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ శిఖరం ఏర్పాటుకు విరాళం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ఒంటి హనుమాన్ మందిర శిఖరాన్ని సోమవారం ఏర్పాటు చేయనున్న సందర్భంగా సాలూర గ్రామానికి చెందిన బాలగణేష్ మండలి సభ్యులు వారి వంతు సహాయంగా ఆదివారం హనుమాన్ మాలధారులకు 6000 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్షపరులు బాల గణేష్ మండలి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గంగాధర్, విఠల్, ఆకాష్, తరుణ్, రాజు, బన్నీ, వినయ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న బాల గణేష్ కమిటీ సభ్యులు

నీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-దోమకొండ

నీటి సమస్యను పరిష్కరించాలని బీబీపేట మండలంలోని యాడరం గ్రామంలో బస్టాండ్ వద్ద మహిళలు ఆర్టీసీ బస్సు ఎదుట ఆదివారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. యాడరం గ్రామంలోని పలు కాలనీలలో గత కొన్ని రోజుల నుంచి నీళ్లు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు నీటి సమస్యను చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలున్నారు.


ఆర్టీసీ బస్సు ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

చిన్నారులపై పిచ్చి కుక్క దాడి

- పదిమందికి గాయాలు
- మూడు గేదెలపై దాడిచేసిన పిచ్చికుక్క

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మంబోజీపేట్ తండాలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి.. చిన్నారులపై దాడి చేసింది. కంచిమల్ గ్రామంలో పలువురిపై దాడి చేయడంతో గ్రామస్తులు దానిని వెంబడించారు. కొండాపూర్ మీదుగా మంబోజీపేట్ తాండాలోకి వచ్చింది. రోడ్డుపై ఆడుకుంటున్న చిన్నారులు రంపి బాయి, వెన్నెల, సురేష్, జమ్మల సవితతో పాటు మరో కొంతమందిపై దాడి చేసింది. దీంతో వారు కేకలు వేస్తూ ఇంట్లోకి పరుగులు తీశారు. అలాగే ఆరు బయట కట్టేసిన మూడు గేదెలపై సైతం పిచ్చికుక్క దాడి చేసింది. తాండవాసుల వెంబడించడంతో అటవీ ప్రాంతానికి వెళ్లింది. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు.

నమ్మకంతో పనిచేస్తే ప్రాణాలైనా ఇస్తా

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం
- భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్/లింగంపేట్

జహీరాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్పష్టం చేశారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, నమ్మకంతో పని చేస్తే ప్రాణాలైనా ఇస్తానని అన్నారు. ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామంలో, లింగంపేట్ మండలంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందని, మెజారిటీ కోసమే ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి వెళ్లి వారికి వివరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సురేష్ షెట్కార్‌కు నాగిరెడ్డిపేట్ మండలం నుంచి 30 వేల మెజారిటీ ఇవ్వాలని ఆయన సూచించారు. ఎల్లారెడ్డి అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, అందులో సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎంతో ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం కచ్చితంగా అత్యధిక మెజారిటీతో సొంతం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, బోయిని విట్టల్, విట్టల్‌రెడ్డి, మురళిగౌడ్, దివిటి కిష్టయ్య వాసురెడ్డి, షాయద్ పాషా, లక్ష్మణ్, ఇమామ్, హుస్సేన్, విక్రం, సాయగౌడ్, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేట్ : కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

కోటగిరిలో అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో బాటసారులకు వేసవికాలంలో ఇబ్బంది కలగకుండా కోటగిరి గ్రామానికి చెందిన పోల విఠల్ గుప్తా అంబలి కేంద్రాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తారు. దానిలో భాగంగా ఆదివారం అంబలి కేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు అంబలి అందించారు. వారి తల్లిదండ్రులు పోల రాజమణి, పోలా సోమశంకర్ జ్ఞాపకార్థం, పోల రాఘవేంద్ర, దీప్తి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని ప్రారంభించినట్టు పోలా విఠల్ గుప్తా పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ భర్త


కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కౌన్సిలర్ భర్త

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ 32 వార్డు కౌన్సిలర్ అనూషగారి భర్త ప్రసన్న కుమార్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రసన్న మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీ గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రసన్న కుమార్ అన్నారు.

బాల్య మిత్రునికి భరోసా

- ఆర్థిక సాయం అందజేత


మిత్రునికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మన్నే భాగయ్య అనే వ్యక్తికి తనతో కలిసి పదో తరగతి చదివిన తోటి విద్యార్థులు ముందుకు వచ్చి ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. మన్నె భాగయ్య పక్షవాతం వచ్చి ఏడాదికాలంగా బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో.. ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చూపించలేకపోతున్నారు. ఈ విషయాన్ని గమనించిన లింగంపేట్‌లోని 2002-2003 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ముందుకువచ్చి ఆదివారం ఐలాపూర్ గ్రామానికి వెళ్లి అతడిని పరామర్శించి, ఆస్పత్రి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్నె సాయిలు మాట్లాడుతూ.. తోటి బాల్య మిత్రునికి పక్షవాతం రావడం బాధాకరమన్నారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తామని వారు భరోసానిచ్చారు. కార్యక్రమంలో మిత్రులు డాక్టర్ మన్ని సాయిలు, అడ్వకేట్ నారాయణ, భాషు, శ్రీకాంత్‌రెడ్డి, బాలమల్లు, బాలరాజు రాజారాం, రియాజ్, జామీర్, ఖాజా, నర్సింలు, రాజేందర్, పిఎంపి, ముకుందరెడ్డి, శ్రీరామ్ పాల్గొన్నారు.

వృత్తి అధ్యాపకులు.. ప్రవృత్తి సేవాభావాలు

- సేవలో అపూర్వ సహోదరులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో అపూర్వ సహోదరులుగా పేరు గాంచిన పట్వారీ సోదరులు సేవలో ఎప్పుడు ముందుంటారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ప్రెసిడెంట్‌గా గోపీ కృష్ణ పట్వారీ, సెక్రెటరీగా తులసి పట్వారీగా ఎన్నిక అయినప్పటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందారు. గోపీ కృష్ణ స్థానిక విద్యా హైస్కూల్ డైరెక్టర్‌గా ఉంటూ ఎందరో పేద విద్యార్థులకు అక్కున చేర్చుకుంటున్నారు.

పలు సేవా కార్యక్రమాలు..

స్థానిక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేవని తెలుసుకొని వాటిని అందజేస్తూ అందరిచేత ప్రశంశలు అందుకొన్నారు. పేద వారికి ప్రతి నెల బియ్యాన్ని అందిస్తున్నారు. మూగ చెవిటి పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు, దుస్తులు అందజేస్తున్నారు. వారి సోదరుడు తులసి పట్వారీ సామాజిక సేవకుడిగా పేరు గాంచారు. ఇతను అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తూ ఎందరిచేతనో ప్రశంసించబడ్డారు. విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష సామాగ్రి, రాత్రిళ్ళు బిక్షకులకు దుప్పట్లు, ఆరోగ్య శిబిరాలు, చలివేంద్రాలు, అవగాహన సదస్సులు.. ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలా సేవ భావాలున్న పట్వారీ సోదరులు రోటరీ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు సైకిళ్ళు, ఆశ్రమాలకు దుస్తులు, ఆదివారం అరగంట, లాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి పేరు గాంచారు. స్వతంత్ర సమరయోధుల మనవళ్లు అయిన వీరు అవే భావాలు కలిగి ఉండి అహర్నిశలు శ్రమిస్తున్నారు.


వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అపూర్వ సహోదరులు

ప్రముఖులచే ప్రశంసలు..

పట్వారీ తులసి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి గత జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సి.పి నాగరాజు, పలువురు రాజకీయ ప్రముఖులు, డాక్టర్లు, జడ్జీలు, వివిధ సంఘాలు వారి కార్యాలయాల్లో అభినందించారు. తమకు తోచిన దాంట్లో సహాయ కార్యక్రమాలు చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

రామనవమి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో శ్రీ రామ మందిరంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు గణేశ్వర శాస్త్రి వారణాసి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, కాశీ క్షేత్రం నుంచి విచ్చేసిన శ్రీ గజానన్ శాస్త్రి ద్రవిడ్‌కు సన్మానం చేశారు. ఈ ఉత్సవాలు దశమి, శ్రీరామ నవమి ఈ నెల17 వరకు జరుగుతాయని ఆలయ పీఠాధిపతి శ్రీరాం మహారాజ్ తెలిపారు. ఈ ఉత్సవాలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఫ్రెండ్స్ యూత్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు యూత్ అధ్యక్షులు నల్ల నవీన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా తమ మిత్రుడు మైని అరుణ్ కుమార్ జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సంతోష్, గంగదాసు, లోకేష్, సాయినాథ్, వేణు, మధు, శివ, హరి, అభిలాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రోజురోజుకు బీఆర్ఎస్ ఖాళీ

- కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి మతురాబాయి

నవతెలంగాణ-మద్నూర్

మండలంలో రోజురోజుకూ బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు అన్నారు. మండలంలోని పెద్ద తడగూర్ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు మతురాబాయి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎంపిటిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని చూసి ఆ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యురాళ్లకు కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పెద్ద తడగూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొండవార్ రాజు, కొండ గంగాధర్, ఈరన్న, నాయకులు పాల్గొన్నారు.


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కామారెడ్డి : మర్రి తండాలోని బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారిలో గ్రామ విడీసీ చైర్మన్ బాదావత్‌రెడ్డ నాయ క్, విడీసీ వైస్ చైర్మన్ బాదావత్ దర్సింగ్, వార్డ్ మెంబర్ భూక్యారవి, మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ యమున బాయ్, సీనియర్ కార్యకర్తలు చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాలోత్ నాశిలాల్, గ్రామ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సునవత్ గణేష్, సభవత్ సదర్ నాయక్, దారావత్ నరేష్ తదితరులున్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1989-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్టు చింతకింది సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి అందరిని కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నామని ఆయన అన్నారు. అందరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్, డాక్టర్ మధు, పూసల సత్యం, సిహెచ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లు వచ్చేవరకు తనిఖీలు చేయొద్దు

- యూనివర్సిటీ అక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తాం
- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు


మాట్లాడుతున్న డాక్టర్ బాలు

నవతెలంగాణ-కామారెడ్డి

కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లు వచ్చేవరకు ఎలాంటి తనిఖీలను చేయకూడదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ దేశంలోనే అత్యంత అవినీతి పరమైన యూనివర్సిటీలలో ముందంజలో నిలిచిందని డాక్టర్ బాలు ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంవత్సరంలో ఈ ప్రాంతానికి యూనివర్సిటీ వస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే అభివృద్ధి ఏమోకానీ అవినీతి మాత్రం తాండవిస్తోందని ఆరోపించారు. ఈ నెల 18 నుంచి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ బి.ఎడ్ కళాశాలలకు తనిఖీలను నిర్వహిస్తామని పేర్కొనడం జరిగిందని వెంటనే ఈ తనిఖీలను ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరం తనిఖీలు చేసి అక్రమాలకు పాల్పడ్డ కళాశాలపైన ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు తనిఖీలు చేసి ఏమి చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు అంజల్‌రెడ్డి, రాజు, నవీన్, సందీప్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జావిద్ పటేల్ ఆదివారం ఏర్పాటు చేసిన విందుకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతారావు హాజరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు విందులో పాల్గొన్నారు.



నేడు చందూర్‌కు బీబీ పాటిల్ రాక

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల కేంద్రానికి బిజెపి పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ చందూర్ మండల కేంద్రానికి సోమవారం విచ్చేస్తున్నట్లు మండల అధ్యక్షులు విట్టల్ తెలిపారు. ఆయన రాకతో పలు గ్రామాల నుంచి వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున రానున్నారని పేర్కొన్నారు.

పశువుల తొట్టికి మరమ్మతులు చేయండి

నవతెలంగాణ-రెంజల్

వేసవిలో ఎండలు మండుతుండడంతో మూగజీవులను దృష్టిలో పెట్టుకొని గతంలో నిర్మించిన పశువుల తొట్టిలను మరమ్మతులు జరిపించి మూగజీవుల దాహాన్ని తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద పశువుల తొట్టిలను నిర్మించినప్పటికీ ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. సంబంధిత గ్రామపంచాయతీ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మూగజీవుల దాహం తీర్చడానికి వాటికి మరమ్మతులు చేపట్టి.. వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.


పశువుల తొట్టిలో పెరిగిన పిచ్చిమొక్కలు

అయ్యప్ప అన్నప్రసాదం కోసం విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

అయ్యప్ప అన్న ప్రసాదం కోసం అమృతసేనారెడ్డి తన భార్య యశోద జ్ఞాపకార్థం రూ.15,116 విరాళాన్ని సేవా సమితి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, సుబ్బారావుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఆనందం, రామేశ్వర్‌పల్లి వీడీసీ అధ్యక్షులు సూర్యకాంత్, ప్రతినిధి వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చెత్త కుప్పలు తొలగించారు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురికి కాలువల పక్కన గల చెత్తకుప్పలను తొలగించారు. మురికి కాలువల్లోని చెత్తాచెదారాన్ని నెల రోజుల క్రితం తీసి పక్కనే కుప్పలుగా వేశారు. వాటిని గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులచే ట్రాక్టర్ సహాయంతో తొలగించాల్సి ఉన్నా.. తొలగించకపోవడంతో ఆదివారం నవతెలంగాణ దినపత్రికలో 'చెత్త కుప్పల తొలగింపెన్నడో..? అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో పిట్లం గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదగిరి స్పందించి చెత్త కుప్పలను కార్మికులతో తొలగించారు.



రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అనేక మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర సంపర్క్ ప్రముక్ వాసు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ స్వతంత్ర పోరాట యోధుడు దేశంలో అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం కోసం హిందూ వాహిని పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయికిరణ్, నగర అధ్యక్షులు తరుణ్‌గౌడ్, నవీన్, రూత్విక్, రఘు, రాజు, దీపక్, బాగువన్, ఆకాష్, శివ, గోతమ్ స్వామి, హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు